# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 11 | మే | 2024 | పేజీలు : 10




## నేటి సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు మూసి వేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసి వేయాల్సిందిగా సిపి ఉత్తర్వులు



2 లో



# సమయం లేదు మిత్రమా...!

నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి ఫుల్ స్టాప్

ఇప్పుడు స్థానిక నేతలే స్టార్ క్యాంపెయిర్లు

గడప గడప కూ తిరుగుతూ అభ్యర్థుల తరుపున ప్రచారం

ప్రలోభాలు తక్కువే

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 10, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరింది. నేడు(శనివారం) సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే గడువు ఉంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం శనివారం (నేడు) సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి ఫుల్స్టాప్ పడనుంది. దీంతో సమయం లేదు మిత్రమా అంటూ పార్టీలు పరుగులు పెడుతున్నాయి. గత కొన్ని రోజుల నుండి ఎండలు దంచి కొట్టినా ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో వెను కంజ వేయడం లేదు. మొదట్లో ఉదయం, సాయంత్రం ప్రచారం నిర్వహించగా కొద్ది రోజులుగా మాత్రం ఎండను లెక్క చేయకుండా ప్రచారంలో పాల్గొంటూ కార్యకర్తల్లో మిగతా 2లో..

## నడికూడ కాంగ్రెస్ పార్టీలో భగ్గు మంటున్న వర్గ పోరు...?



2 లో

## 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

8 లో





## మహిమాన్విత పుణ్యక్షేత్రం

మాల్లూరు లక్ష్మీ నృసింహస్వామి ఆలయం

రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి

సహజ శరీరం కలిగిన స్వామి వారు

నిత్యం పారే చింతామణి జలపాతం

ఈ నెల 19 నుంచి 28 వరకు జరనున్న బ్రహ్మోత్సవాలు

5 లో

## నడికూడ కాంగ్రెస్ పార్టీలో భగ్గు మంటున్న వర్గ పోరు... ?

పరకాల రూరల్ మే 10 (మేజర్ న్యూస్ సూర్య) : నడికుడ కాంగ్రెస్ పార్టీలో నూతన చేరికలపర్వంతో పాత కొత్త నాయకుల మధ్య వర్గ విభేదాలతో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు మొదలైంది. ఎవరికి వారే యమున తీరే అనే సామెతల పార్లమెంటు ఎన్నికల ప్రచారాలలో కొత్త పాత నాయకులకు ఎవరికి వారే ప్రచారాలు సాగిస్తున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ అధిష్టానం పాతవారిని పక్కన పెడుతున్నారా. కొత్తవారికి పట్టం కడుతున్నారా. అసలు కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుంది. నడికుడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుంది అనే ఆలోచనలో కాంగ్రెస్ క్యాడర్ సమచిత ఆలోచనలు పడుతున్నారు. ప్రచారాలకు పాత నాయకులతో తిరగాలా కొత్త నాయకులతో తిరగాలా ఎవరు మమ్మల్ని పిలవడం లేదు అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరుత్సాహపడుతున్నారు. కొత్త పాత నాయకుల మధ్య వర్గ విభేదాలు లేకుండా చూడవలసిన నియోజకవర్గ అధినేత పట్టించుకోకపోవడం వర్గ పోరు కు ప్రాణం పోస్తున్నట్లు ఉన్నది ఈ వర్గబోర్డుతో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తాయని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు. మూడు రోజులలో పార్లమెంటు ఎన్నికలు ముగిసే సమయం దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరుతో కాంగ్రెస్ పార్టీకి కష్టాలు వచ్చేనా ఈ వర్గ పోరు తో ఓటర్ మహాశయులు ఎవరికి పట్టం కడతారో ఎవరిని కుర్చీలో కూర్చోబెడతారో ఎందుకు ఈ వర్గ పోరు పై అధిష్టానం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదు అంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండిపడుతున్నారు. .

## ఇండియా కూటమి బలపరిచిన కడియం కావ్యను గెలిపించండి

### కాంగ్రెస్ సిపిఐ సిపిఎం నాయకుల ఉమ్మడి సమావేశం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ మే 10 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని లైన్స్ క్లబ్లో ఏర్పాటుచేసిన సిపిఎం సిపిఐ నియోజకవర్గస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని. రెడ్డి పాల్గొన్నారు సిపిఎం సిపిఐ బలపరిచిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలను కోరినారు. కడియం కావ్య చేయి గుర్తుకు ఓటు వేసి అఖండమెజార్టీతో గెలిపించాలని కోరినారు.



# సమయం లేదు మిత్రమా....!

మొదటి పేజీ తరువాయి..

ఉత్సాహాన్ని నింపారు. ఉదయం 6 గంటలకే ప్రచారం మొదలు పెట్టి రాత్రి పొద్దుపోయే వరకు నియోజకవర్గాల్లోనే గడిపారు. అయితే గత రెండు రోజులల నుంచి వాతావరణం కొంత చల్లగా మారడంతో ప్రచా రం మరింత హోరెత్తించారు. పట్నం పల్లె లేవకముందే ఎన్నికల రథాలు గల్లీలోకి వస్తున్నా యి. అభ్యర్థుల పాటలే నిద్ర లేపుతున్నాయి. ఉదయం ఊరంతా ఉపాధి పనులకు వెళ్తే అభ్యర్థులు నేతలు అక్కడికే వెళ్లి వాళ్లతో ముచ్చట చేస్తున్నారు. కార్యకర్తలు రాగానేచలో చలో అంటూ ప్రచారానికి పరుగులు దీస్తున్నారు. వడివడిగా అ డుగులు వేస్తూ పరుగులాంటి నడకతో ఇంటింటికి వెళ్తున్నారు. స్వయంగా తమ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. నేటి తో ప్రచారానికి ఫుల్ స్టాప్ పడనుండడంతో అభ్యర్థులుహడావుడిగా అడుగులు వేస్తున్నారు. గ్రూపులుగా విడిపోయి పన్నులు చక్కబెడుతున్నారు. ఊళ్లలో అధిక సంఖ్యలో ఉన్న వర్గాల వద్దకు వెళ్లి కలుసున్నారు. వారితో సమావేశమవుతూ తమ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. తమ నుంచి ఏం అశిస్తున్నారో తెలుసుకుంటూ గెలిచిన తరువాత పనులు చేసి పెడతామంటూహామి లిస్తున్నారు. చివరి రోజు కావడంతో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

### ఇంటింటికి తిరుగుతూ...

మరో వైపు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపి అభ్యర్థుల తరుపున పార్టీల కేడర్ ఓటర్ల ను కలుస్తోంది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలు పంపిణీ చేసి అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థిస్తు న్నారు. ఆయా పార్టీల తరుపున చేసిన అభివృద్ధి, గెలిపిస్తే జరగనున్న లబ్ధిని వివరిస్తున్నారు. బీ ఆర్ఎస్ గతంలో చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరు గ్యారంటీలను వివరిస్తుండగా, బిజేపి నేతలు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.

### ప్రలోభాలు తక్కువే....

అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ పోరులో ప్రలోభాలు తక్కువే కనిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధితో పాటు ఓట్లర్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఎవరికి ఏం ఇవ్వలేమంటూ పార్టీలు ఖాళీ చేతులు చూపుతున్నా యనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రచారం ముగిసిన ఎలా ఉండా లి... ఏం చేయాలి అనే దాని పైనా చర్చించుకుంటున్నాయి.

## నేటి సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు మూసి వేయాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 10, మేజర్ న్యూస్: లోకసభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశాం తమైన వాతావ రణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ తీసుకుం టున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసి వే యాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు ఈ నెల 11 సాయంత్రం 5 గంటల నుంచి13 సాయంత్రం 6 గంటల వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలు మూసి వేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా

# ఓటు హక్కు వినియోగించుకోవాలి




### వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరకాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

పరకాల, మే 10 , మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలో సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఏసిపి కిషోర్కుమార్, సిఐ రవి రాజు ఆధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుండి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి బస్టాండ్ కూడలి వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘించిన ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై కఠిన మైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. కార్య



క్రమంలో శాయంపేట, ఆత్మకూర్ సిఐ లు రంజిత్, క్రాంతి కుమార్ , పరకాల ఎస్సలు శివకృష్ణ, రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది , సెంట్రల్ సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

# ప్రజలే నాబలం... కార్యకర్తలే నాధైర్యం



**బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు**

**పాత కొత్త కలసి పనిచేయాలి**

**రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన టార్గెట్**

**నియోజకవర్గ అభివృద్దే తనలక్ష్యం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

గీసుగొండ మే10 మేజర్ న్యూస్ సూర్య:కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లం బాలకిశోర్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వీరగొని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచులు దౌడు బాబు, గోనె మలారెడ్డి, నాగదేవత, సరోజన, అమ్మి ,యాకుబ్, పాక్స్ ఛైర్మన్ వీరస్వామి, రడం శ్రీధర్ పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు ,సామాజిక సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి గుర్తింపు ఉంటుందని, కొత్త పాత ఇబ్బందులు ఉంటా యని, కానీ మన ముందున్న టార్గెట్ కడియం కావ్య గెలుపు అని,రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.బి.ఆర్.ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్టాన్ని అన్ని విధాలుగా అధోగతిపాలు చేశారని, కేసీఆర్ అత్యాశ ,అవినీతి చేసి లక్షల కోట్లు అప్పుచేసి పుట్టబోయే బిడ్డ పై కూడా రెండు లక్షల భారం వేసాడని ఆరోపించారు.ఎన్నో ఉద్యమాలు, ఆత్మబలిదానాలతో వచ్చిన తెలంగాణను నాశనం చేసిన ,దుర్మార్గమైన కుటుంబాన్ని తరిమికొట్టాలని బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాముడు పేరు చెప్పి సెంటిమెంట్ తో ఓట్లు అడుగుతున్నారని అన్నారు. నిత్యావసర ధరలు పెరిగాయని ,రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇచ్చరా అని ప్రశ్నించారు. సన్న బియ్యం ఇస్తామని చెప్పి దోడ్డు బియ్యం ఇచ్చారని తెలిపారు. గత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేదని,రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని,ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ఆగస్ట్ 15 లోపే 2లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు.నన్ను గెలిపించిన పరకాల నియోజకవర్గ ప్రజలకోసం ఎన్ని అడ్డంకులు వచ్చిన వారి ఋణం తీర్చుకుంటానని ,కార్యకర్తలే నాయకుడిని నడిపించిన ఘనత పరకాల నియోజకవర్గ ప్రజలదని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసి ఓడించాలని చూసిన కార్యకర్తలు కష్టపడి గెలిపించారని అన్నారు.కొత్త పాత లేకుండా కష్ట పడి ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కృషి చేసి 30 వేల మెజారిటీ ఇవ్వాలని పిలుపు నిచ్చారు.ప్రజల బాగోగులు, కార్యకర్తలను చూసుకోవడం ప్రజల అభివృద్దే నా ధ్యేయం అన్నారు.మహిళలకు,రైతులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని ,మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు కోసం శిక్షణ ఇప్పిస్తానని.80 శాతం ఉద్యోగాలు స్థానికులకే చెందేలా టెక్స్ టైల్ పార్క్ కంపెనీ అధికారులతో మాట్లాడుతనని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రామిరెడ్డి, ఎంపీపీ బీమగాని సౌజన్య, ప్రో.గాదె దయాకర్ ,కొండేటి కొమురారెడ్డి,కొమ్ము శ్రీకాంత్,రుద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు





## అవ్వ చేతి గుర్తుకి ఓటేయి

**మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం**



గూడూరు మే 10 మేజర్ న్యూస్ (సూర్య ): ఎంపీ ఎలక్షన్ నేపథ్యంలో శుక్రవారం రోజున మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకే ఓటేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చంటి స్వామి, వాంకుడోత్ సోమన్న బత్తుల వెంకన్న మండల శ్రీనివాస్ మంగ కుమారస్వామి, ఎలమందల శ్రీనివాస్, మండల ఉపేందర్, తక్కెలపల్లి సునీల్, సుర గంగయ్య, నాగరాజు, కోరే ఐలయ్య,పాల్గొన్నారు.



## సీతారాం నాయక్ గెలుపు కోసం బిజెపి శ్రేణుల బైక్ ర్యాలీ

**గ్రామాలలో తిరిగి సీతారాం నాయక్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి**

కేసముద్రం, మే 10 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ గెలుపే లక్ష్యంగా బిజెపి కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లతో 110 ద్విచక్ర వాహనాలతో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పాదిల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాధవ పెద్ది శివర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు గాంతి వెంకటరెడ్డి,బోగోజు నాగేశ్వర చారి,బోనగిరి ఉపేందర్,లెంకలపల్లి శ్రీనివాస్,కొమ్మాల వెంకట్ రెడ్డి, కొండపల్లి మహేందర్ రెడ్డి, ఉప్పునూతల రమేష్, వేముల సతీష్ రెడ్డి, కొండ్రెడ్డి వీరారెడ్డి ,జమ్ముల గోపాల్ రెడ్డి, ఆకుతోట శివ, బండి వెంకన్న, వెలుపల ఐలయ్య, మధు, నవనీత్, ఎదునూరి మహేందర్, సాయి, బోళ్ల సురేష్, వీరభద్ర చారి, కొనకటి రవీందర్ రెడ్డి, మాందాటి గోపాల్ రెడ్డి ,బొల్లోజు వీరాచారి, పోలేపల్లి సంపత్ రెడ్డి,వేం సందీప్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటు ఎన్నికల్లో మానుకోటలో

## కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



కేసముద్రం,మే 10 ,మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో జరగ నున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెనుగొండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ బీజేపీ కి ఓటు వేస్తే తుంగలో తొక్కినట్టేనని, దేశం అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని అన్నారు.హస్తం గుర్తుకు ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సింగిల్ విండో మాజీ ఛైర్మన్ బండారు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షడు కాలె కట్టయ్య, చిన్న కొమురయ్య, వీరారెడ్డి, కంకల కొమరయ్య, కంకల బీరయ్య, కోయాడ అశోక్, ఐలయ్య, పెద్ద కొమరయ్య, కంకల వెంకన్న,గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి కవితమ్మని గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



గూడూరు మే 10 మేజర్ న్యూస్ (సూర్య ) : కారు గుర్తుకు ఓటు వేసి కవితమ్మని గెలిపించాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు ఎంపీ ఎలక్షన్ల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మండల బారాస నాయకులతో కలిసిశుక్రవారం రోజున మండలంలోని రహదారి సెంటర్లో ప్రతి షాప్ కు తిరుగుతూ బారాస ఎంపి అభ్యర్థి మాలోతు కవితమ్మ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాషా, కటార్ సింగ్, సంపత్ రావు, కే వేణుమాధవ్, నూకల సురేందర్, నరసింహ, బోడ వెంకన్న, రామన్న నాయక్,మండల బారసా నాయకులు పాల్గొన్నారు.



## పేదల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

### రావుల యాదగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ మే10 మేజర్ న్యూస్ సూర్య : 17వ డివిజన్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల యాదగిరి ఇంటిం టి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేదల సంక్షేమం కోసం పని చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ,ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్న కడియం కావ్యకు అత్యధిక మెజార్టీ ఇచ్చి రాహుల్ గాంధీని ప్రధాని చేస్తే భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆయన కొనియాడారు.

## కల్లెడ గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం

పర్వతగిరి( మే 10) సూర్య న్యూస్: ఉపాధి హామీ పథకంలో పనిచే స్తున్న కూలీల వద్దకు బిఆర్ఎస్ మండల నాయకులు ఎన్నికల ప్రచారం లో భాగంగా మండల అధ్యక్షుడు ఏడిదొడ్ల జితేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు. వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు. పిఏసిఎస్ చైర్మన్ మోటబోతుల మనోజ్ గౌడ్. మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్. గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తఫా అలీ. ప్రచారం నిర్వహించి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ గారి కి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేసి నారు కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో గద్దెనెక్కింది ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు. బూత్ కన్వీనర్లు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంమండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం



వెంకటాపురం నూగూరు మే 10 మేజర్ న్యూస్ (సూర్య ): ఎంపీ ఎలక్షన్ నేపథ్యం లో శుక్రవారం మండల పరిధిలోని తిప్పాపురం కొత్త గుంపు కలిపాక పెంకవాగు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల జడ్పిటిసిపాయం రమణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగయ్య నాయుడు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకే ఓటేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం, ఆలు బాకా,మండ ల కాంగ్రెస్ నాయకులు, రాజబాబు, సుంకరి నానాజీ, సత్యం, ప్రశాంత్, సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాళోత్ కవిత గెలుపు కోరుతూ వైస్ ఎంపిపి విస్తృత ప్రచారం



కురవి మే 10, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాళోత్ కవిత గెలుపు కోరుతూ సీరోల్ మండలం చింతపల్లి గ్రామం లో కురవి వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య యాదవ్ విస్తృత ప్రచారం నిర్వహించారు .కార్యక్రమంలోబిక్కోజి,బాలాజి,పామర్తి వెంకన్న ,మామిండ్ల వెంకన్న,నెర్సు శ్రీశైలం,బిచ్చు, వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన



కాటారం, మే 10, మేజర్ సూర్య న్యూస్: బాల కార్మికులుగా పనిలో ఉండకూడదని , వీరి హక్కులను కాపాడాలని చైల్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మంత్రి తిరుమల అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఉపాధి హామీ పనుల వద్ద శుక్రవారం బాలల హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలపైన , 1098 టోల్ ఫ్రీ నంబర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైల్ హెల్ప్ లైన్ కౌన్సెలర్ మంత్రి తిరుమల , ఫీల్ అసిస్టెంట్ రాజేష్ ఉపాధి హమి కూలీలు పాల్గొన్నారు .



### బలరాం నాయక్ గెలుపు కోరుతూ

## సిపిఐ విస్తృత ప్రచారం

కురవి మే 10, మేజర్ న్యూస్ (సూర్య): ఇండియా కూటమి మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో గుడిసెంటర్, బస్టాండ్ సెంటర్, ఐకెపి సెంటర్,ఎస్సీ కాలనీ లలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన ధరలు నిరుద్యోగం,రైతు నల్ల చట్టాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టి, రిజర్వేషన్లను ఎత్తివేయాలని నరేంద్ర మోడీ నేతృత్వ బిజెపి ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు.భారత రాజ్యాంగాన్ని మార్చాలని దుష్ట పన్నగాలు పన్న తున్న బిజెపికి, తెరచాటు మిత్రులైన బిఆర్ ఎస్‌కు ఎన్నికలలో సరైన బుద్ధిచెప్పాలని ప్రజలకుపిలుపునిచ్చారు .కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న కన్నె వెంకన్న తురక రమేష్ బుడమ వెంకన్న దూదికట్ల సారయ్య కలగూర నాగరాజు అప్పల వెంకన్న బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మల్లన్న చెరువులో మహిళ మృతదేహం



గీసుగొండ మే10 మేజర్ న్యూస్ సూర్య:గీసుగొండ మండలం గొర్రెకుంట కట్ట మల్లన్న చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు గీసుగొండ పోలీసులు తెలిపారు. మృతిరాలి ఒంటిపై పసుపు రంగు చీర, ఎరుపు రంగు ఆకుపచ్చ చుక్కల జాకెట్, చేతులకి ఎరుపు రంగు గాజులు ఉన్నాయని తెలిపారు.ఎవరికైనా మహిళ యొక్క ఆచూకీ తెలిస్తే గీసుగొండ పోలీసులకు ఫోన్ నెంబర్ 8712685031 కు సమాచారం అందివ్వాలని అన్నారు.

# పంచముఖలో అక్షయ తృతీయ శోభ

### పెద్ద సంఖ్యలో హాజరైన హనుమాన్ స్వాములు

గీసుగొండ మే10 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా హనుమాన్ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రేపటి తో 21 రోజుల అర్ధమండల దీక్షలకు చివరి రోజు అయినందున స్వాములు పెద్ద ఎత్తున మాల ధారణ మహోత్సవంలో





పాల్గొన్నారు. మే 10 వ తేదీ శుక్రవారం అక్షయ తృతీయ రావడం చాలా శుభప్రదమని అర్చకులు అయ్యప్ప శర్మ తెలిపారు. అక్షయ తృతీయ రోజున ఎలాంటి కార్యక్రమం తలపెట్టినా దాని ఫలితం అక్షయం.అక్షయ తృతీయ రోజు దానం కూడా అనేక రెట్లు ఫలితం లభిస్తుందని, ఏం కొనుగోలు చేసిన అది అనంతంగా మారుతుందని, స్కంద పురాణం ప్రకారం అక్షయ అంటే ఎప్పటికీ క్షీణించనది అని తెలిపారు. ఈ ఏడాది అక్షయ తృతీయ అనేక శుభ యోగాలతో వచ్చిందని, అందువల్ల ఈరోజు ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మెన్ సీతా ఆనంద్ సా , కుమార్ సా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# మహిమాన్విత పుణ్యక్షేత్రం



**మల్లూరు లక్ష్మీ నృసింహస్వామి ఆలయం**

**రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి**

**సహజ శరీరం కలిగిన స్వామి వారు**

**నిత్యం పారే చింతామణి జలపాతం**

**ఈ నెల 19 నుంచి 28 వరకు**

**జరనున్న బ్రహ్మోత్సవాలు**

**కరపత్రాలు ఆవిష్కరించి ఈఓ మహేష్**



మంగపేట, మే 10, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లామంగపేట మండలంలో నిమల్లూరులో గల మహిమా న్వితపుణ్యక్షేత్రం, రెండోయాదగిరి గుట్టగాప్రసిద్ధ గాంచిన శ్రీహేమాచలలక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఈ ఆలయ నిర్మాణం సుమారు 4800 సంవత్సరాల వయస్సు గలిగి ఉంటుందని. శాత వాహన శకం 2 వ శతాబ్దానికి చెందినదని పండితులు చెబుతున్నారు. సహజ సిద్ద శరీర సౌందర్యం కలిగిన స్వామివారి విగ్రహంఎత్తు 9.అడుగులు 2 అంగుళాలు కలిగి ఉండి శంకు చక్ర గదాయుదాలతోస్వామి వారు నిత్యం భక్తులకు దర్శనమిస్తారు. సహజ సిద్ద ఔషద గుణాలు కలిగి నిత్యం ప్రవహిస్తున్న చింతామణి జలపాతం ఆలయానికి మరో ప్రత్యేకత దీనికి రాణి రుద్రమదేవి నామకరణం చేసినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఈ జలపాతం సుమారు దేవాలయానికి 100 అడుగుల దూరంలో ఉండి ఈ నీళ్లు త్రాగితే అన్ని రుగ్మతలు దూరం అవుతాయని భక్తుల నమ్మకం. ప్రతీ సంవత్సరం మే నెలలో నిర్వహించు లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు ఈ పవిత్రమైనపుణ్యక్షేత్రంలో చల్లని పందిల్ల నడుమ ప్రకృతి సిద్ధమైన




దండకారణ్యంలో వెలసిన
శ్రీ హేమాచల
శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం
శ్రీ హేమాచల శ్రీలక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవములు

అరణ్యంలో ఈ నెల 19 నుండి 28 వరకు అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీనికి గాను ఇప్పటికే ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సహజ శరీరం కలిగిన స్వామి వారు

లక్ష్మీ నరసింహస్వామిహేమాచలగుట్టపై సహజ శరీరం కలిగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. మానవ శరీరం వలే మెత్తగా ఉండి శరీరంనిండా రోమాలు కలిగి ఉంటాడు. అదేవిధంగా నాభిలో నుంచి ద్రవల్లిక(చీము) కారుతూ ఉంటుంది. దీనిని గర్భ, ఆరోగ్య సమస్యలు తొలగి పోవడానికి నాభి చందనంగా భక్తులకు ప్రధాన పూజారులు అందజేస్తారు.అంతేకాకుండా శనివారం, ఆదివారం సెలవు దినంలో స్వామి వారి యొక్క విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు చూపిస్తారు.

## నిత్యం ప్రవహిస్తున్న చింతామణి జలపాతం

సహజ సిద్ద ఔషద గుణాలు కలిగి నిత్యం ప్రవహిస్తున్న చింతామణి జలపాతం ఆలయానికి మరో ప్రత్యేకత. దీనికి రాణి రుద్రమదేవి నామకరణం చేసినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఈ జలపాతం దేవాలయానికి సుమారు 100 అడుగుల దూరంలో ఉండి ఈ నీళ్లు త్రాగితే అన్ని రుగ్మతలు దూరం అవుతాయని భక్తుల నమ్మకం. అదేవిధంగా ఈ నీటిని ఇతర దేశాలకు సైతం తీసుకు పోతున్నట్టు భక్తులు చెపుతుంటారు.

## దైతమ్మ తల్లి దర్శనం

ఆలయానికి ప్రారంభంలోదైతమ్మ తల్లి దర్శనం ఇస్తుంది. ఆలయంలో స్వామి దర్శనం అనంతరం భక్తులు దైతమ్మ తల్లి వద్ద పూజలు నిర్వహించి కోళ్లు, యాటలు బలిచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించుకుంటారు. దర్శనం కోసం సుదూర ప్రాంతం నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంతరాలు జరగకుండా దైతమ్మ తల్లి కాపాడుతుందని భక్తుల నమ్మకం.

## ఈ నెల 19 నుంచి జరగనున్న జాతర ఉత్సవాలు కరపత్రాలు ఆవిష్కరించి ఈఓ మహేష్

ప్రతీ సంవత్సరం మే నెలలో నిర్వహించు లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు ఈ పవిత్రమైనపుణ్యక్షేత్రంలో చల్లని పందిల్ల నడుమ ప్రకృతి సిద్ధమైన అరణ్యంలో ఈ ఏడాది మే 19 నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతీ ఏడాది జాతర సమయంలో భక్తులు లక్షల్లో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. 19 నుంచి 28 వరకు జరగనున్న జాతర ఉత్సవాలకు సంబంధించి కర పత్రాలను ఆలయ ఈఓ మహేష్ మరియు అర్చకులు శుక్రవారం ఆవిష్కరించారు. జాతర ఉత్సవాలలో భాగంగా 19 ఆదివారం అంకురార్పణ, 20 సోమవారం గరుడాదివాసం, 21 మంగళవారం ధ్వజా రోహణం, దేవతాహ్వానం, భేరి పూజ, 22 బుధవారం ఎదుర్కోలు, 23 గురువారం తిరుకళ్యాణ మహోత్సవ వేడుక, 24 శుక్రవారం రథోత్సవం, 25 శనివారం సదస్యం, 26 ఆదివారం తెప్పోత్సవం, 27 సోమవారం చక్రస్నానం, మహా పూర్ణాహుతి, నాగవల్లి, ద్వాదశ ఆరాధనలు పుష్పయాగం, 28 మంగళవారం రమాసమేత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలతో జాతర ముగుస్తుందని ఆలయ అధికారులు వెల్లడించారు. దీనిలో ముఖ్య గట్టం లక్ష్మీ నృసింహస్వామి, ఆది లక్ష్మీ, చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, ఈ వేడుక మే 23న అభిజిత్ లగ్నంలో నిర్వహించనున్నట్టు తెలిపారు.

# మతతత్వ బిజెపి రాజకీయాలకు బుద్ధి చెప్పాలి

కేసముద్రం, మే 10 ,మేజర్ న్యూస్ (సూర్య): బిజెపి మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహమూద్ పట్నం మూల స్తంభం, తౌర్య తండా లలో సిపిఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ 10 సంవత్సరాల పాలనలో మతాల పేరుతో, కులాల పేరుతో ఘర్షణలు సృష్టించి దాడులకు పాల్పడింది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజా సంపద, జాతీయ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్ప నంగా అప్పగించింది తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. లాభాల బాట లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు, కార్పొరేట్ శక్తుల కు లాభాలు చేకూర్చేలా బిజెపి ప్రభు త్వం పక్షపాతంగా వ్యవహరించిందన్నా రు. సంస్కరణల పేరుతో కార్మికులు సాధించుకున్న చట్టాలను యాజమా న్యాలకు అనుకూలంగా ఉండే విధంగా మారుస్తుంద న్నారు. రాష్ట్ర పునర్ విభజ న చట్టంలో పొందుపరిచిన హామీలైన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ,కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పొందు పరిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా బిజెపి నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. విభజన హామీల కోసం బిఆర్ఎస్ పార్లమెంటులో పోరాడలేదని ఆగ్రహం చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు.

దేశంలో మతతత్వ రాజకీయాలకు చోటు లేదన్నారు. దేశ రక్షణ కోసం, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాల అమలు కోసం సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, షేక్ ఇమామ్,చక్రు, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ బిజెపికి మద్దతు మాదిగలను వంచించడమే

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి



ఆత్మకూరు మే 10,(సూర్య న్యూస్): ఎమ్మార్పీఎస్ బిజెపికి మద్దతు అనేది కేవలం మాదిగలను వహించడమేనని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బిక్షపతి అన్నారు. శుక్రవారం ఆత్మకూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 11వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ప్రధాని నరేంద్ర మోడీతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసుకున్న ఒప్పందం మాదిగల ఓట్లను నిసిగ్గుగా దండుకోవడమేనని బిక్షపతి ఆరోపించారు. మాదిగల ఓట్ల లబ్ధి కోసమే బిజెపి ఆడిన నాటకం అని అందులో వాస్తవం లేదని ఆయనఅన్నారు. గతంలో నరేంద్ర మోడీ రాజ్యసభలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధ్యం కాదని ప్రకటించడాన్ని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణకు పార్లమెంట్లో 2/3 మెజార్టీ అవసరమని ఆయన అన్నారు గతంలో 20 రాష్ట్రాల నుండి అభిప్రాయ సేకరణలో ఏడు మాత్రమే అనుకూలంగా 13 వ్యతిరేకంగా నివేదికలు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు కాబట్టి ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యే విషయం కాదని కేవలం మాదిగల ఓట్ల కోసం ఆడుతున్న నాటకం అని ఆయన విమర్శించారు. మాదిగలు ఈ విషయాన్ని నమ్మకుండా కాంగ్రెస్ పక్షాన నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యత

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య

### వరంగల్ బస్టాండ్‌లో స్వీప్-2024 కార్యక్రమం

వరంగల్ టౌన్, 10 మే, మేజర్ న్యూస్ : ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని బాధ్యత గా భావించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్ సభ నియోజక వర్గపరిధి వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబందించి స్వీప్ అవగాహన కార్యక్రమం లో భాగం గా శుక్రవారం వరంగల్ బస్ స్టేషన్ లో ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మెప్మా వారి సహకారంతో ఓటు హక్కు అవగాహన కోసం బస్ స్టాండ్ ప్రాంగణం లో ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం జరుగుతున్నదని, నగర ప్రజలు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి పోలింగ్ ప్రక్రియ లో భాగస్వాములై పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకోవడం తో పాటు ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లు (ఆర్ పి) వైద్య సిబ్బంది చే ఓటరు అవగాహన ర్యాలీ బస్టాండు నుండి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, డి పి ఆర్ ఓ అయాబ్ అలీ, సి డి పి ఓ విశ్వజ, తహసిల్దార్ ఇక్బాల్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోల రాజేష్ కుమార్ గౌడ్, డిపో మేనేజర్ లు మోహన్ రావు, సురేష్ మెడికల్ అధికారులు డా.మానస, డా.అర్చన, డా.పల్లవి, డా.అఖిల్, టి ఎం సి రమేష్, సీనియర్ సిటిజన్ లు డా.రాజేంద్ర ప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రెడ్డి, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.









## కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

### పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూర్ :మే 10, (సూర్య న్యూస్): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం శుక్రవారంతిరుమలగిరి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవిందర్ గౌడ్ ,తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజెందర్ దేవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి బడుగు బలహీన వర్గాల ప్రజలు బాగుపడతారని పేర్కొన్నారు. కాగా వారి ఆధ్వర్యంలో ఇంటింటి బొట్టు కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరె నగేష్,ఉప.సర్పంచ్ గడ్డి రమా కుమార్, మిరియాల కుమార్,కన్నెబోయిన అయిలయ్య,గురిజాల అరవింద్,బూర సంతోష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బూర దేవిక, మహిళా ప్రధాన కార్యదర్శి మోరె సరిత,మోరె లావణ్య,మోరె గీత, గడ్డి మమత, బూర లక్ష్మీ,కుసుంభ ఉపేంద్ర,తుమ్మనపల్లి రజిత, గడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు .



## రాజ్యాధికారం కోసం మతతత్వ పార్టీలను ఓడించాలి: బి ఎస్ పి పార్లమెంట్ అభ్యర్థి ఇరికిళ్ల రాజనరసయ్య

కాటారం, మే 10, మేజర్ సూర్య న్యూస్: బహుజనులకు రాజ్యాధికారం కావాలంటే మతతత్వ పార్టీలను ఓడించాలని బహుజన సమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఇరికిళ్ల రాజనర్సయ్య అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో బహుజన సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఇరికిల్ల రాజనరసయ్య పాల్గొని మాట్లాడారు బహుజనలు రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ బిఎస్పి పార్టీ మాత్రమే అని అన్నారు. మతతత్వ పార్టీలను ఒడగొట్టి బహుజన సమాజ్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు భారీ మెజారిటీతో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ పెగే నరేష్, పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ మల్లేష్, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్, పులిపాక బొందయ్య, రామగిరి రాజు, నక్క మహేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలతో మమేకమై ప్రచారం



కాటారం, మే 10, మేజర్ సూర్య న్యూస్: 2006 సంవత్సరంలో పేదవారికి ఉపాధి కల్పించేందుకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. గురువారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలోనీ చెరువులో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుకున్నాయని, ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలపాలించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, నవీన్ రావు, తిరుపతి గౌడ్, మహేష్ గౌడ్, ఏలుబాక సుజాత, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల విధులు నిర్వర్తించనున్న వెహికల్ ఇన్చార్జిలకు శిక్షణ

## చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు

చెన్నారావుపేట మే 10 (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించనున్న వెహికల్ ఇంచార్జ్ పర్సన్స్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గోవిందరాజు, డివిజనల్ పి డబ్ల్యు సీనియర్ సిటిజన్ ఆఫీసర్, ఐసిడిఎస్ సిడిపిఓ విద్య, చెన్నారావుపేట మండల వికలాంగ సీనియర్ సిటిజన్ ఆఫీసర్ ఏపిఎం ఈశ్వర్ లు బిఎల్ఓ లకు, వెహికల్ ఇంచార్జ్ పర్సన్ లకు విధి నిర్వహణ బాధ్యతలను తెలియజేయడం జరిగింది. ఎంపీడీవో గోవిందరాజు మాట్లాడుతూపికెటింగ్ డ్రాపింగ్ లో ఉపయోగించే ఆటోలకు ఎటువంటి స్టిక్కర్లు, బ్యానర్లు, ఆడియో సిస్టం, లేకుండా చూసుకోవాలని, సీనియర్ సిటిజన్, వికలాంగులను ఓటింగుకు తీసుకుపోయే సమయాన్ని ముందుగానే వారికి తెలియజేసి తీసుకపోవాల్సిందిగా వారి ఓటింగు పెంచే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ విద్య మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు బిఎల్వోలుగా పని చేస్తున్నారని, వెహికల్ ఇంచార్జ్ పర్సన్స్ ను వీల్ చైర్ ఇంచార్జ్ పర్సన్స్ ను సమన్వయం చేసుకుంటూ సహకరించవలసిందిగా తెలియజేశారు. ఏపిఎం ఈశ్వర్ మాట్లాడుతూ 13వ



తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో వెహికల్ ఇంచార్జ్ పర్సన్స్, కేటాయించబడిన వెహికల్ డ్రైవర్ తో సహా బాధ్యతాయుతమైన విధిని నిర్వహిస్తున్నామని, ప్రతి గంటకు రిపోర్టును తెలియజేయాల్సి ఉంటుందని, ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు మనల్ని పరిశీలిస్తుంటారని, కావున అందరూ ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇంచార్జ్ పర్సన్స్, బిఎల్వోలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత బిఆర్ఎస్ వైపే

## పసుల రాజేందర్

## బి.ఆర్.ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు



గీసుగొండ మండల కేంద్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామలై గ్రామ పార్టీ అధ్యక్షుడు పసుల రాజేందర్ స్పందించారు. బిఆర్ఎస్‌లో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని ,పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని యువత మొత్తం బిఆర్ఎస్ వైపే ఉందని రాజేందర్ అన్నారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వంలో తాము పని చేస్తామని బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఆర్.ఎం.పి జిల్లా అధ్యక్షుడిగాపెండ్యాల సదానందం

గీసుగొండ మే10 మేజర్ న్యూస్ సూర్య :ఆర్.ఎం.పి , పిఎం పి సంఘాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ హరిబాబు అధ్యక్షతన వరంగల్ జిల్లా ఆర్.ఎం.పి, పి ఎం పి,వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం అత్యవసర సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ హరిబాబు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న బూర్గుల రాజేశ్వరరావు ఆర్.ఎం.పి వ్యవస్థను భ్రష్టు పట్టించడని, ఇదే విషయం సభ్యులతో చర్చించినట్లు తెలిపారు.అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి రాజేశ్వరరావు ఎన్నో అవకతవకలు ,అక్రమాలు చేశాడని, ప్రస్తుతం ఎన్నికల సమయంలో జిల్లా కార్యవర్గానికి తెలియకుండా రాజకీయ నాయకులను కలుసుకొని తన ఆధ్వర్యంలో 5000 మంది ఆర్ఎంపీలు ఉన్నారని, వెయ్యి మందితో సమావేశం ఏర్పరుస్తానని నమ్మబలికి 100 మందిని కూడా రప్పించలేక రాజకీయ నాయకుల ముందు ఆర్ఎంపీ వ్యవస్థను అవమానపరచారని అన్నారు. రాజకీయ నాయకుల దృష్టిలో ఆర్ఎంపిలు అంటే చులకన భావం ఏర్పడిందని, భవిష్యత్తులో ఆర్ఎంపీలకు ఏదైనా ఆపద వస్తే ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లలేని పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. సభ్యుల ఏకాభిప్రాయం ప్రకారం బూర్గుల రాజేశ్వరరావును అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. తాత్కాలిక జిల్లా అధ్యక్షుడిగా పెండ్యాల సదానందంను నియమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రమేష్ , ఉపాధ్యక్షులు రాజి రెడ్డి , నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ , సంయుక్త కార్యదర్శులు ఎండిమీర్



షాకీర్,జీవన్ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ , కోశాధికారి జి రవీందర్ , కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, శ్యాం ప్రసాద్, వరంగల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి ఈశ్వరయ్య , లక్ష్మీనారాయణ, నర్సంపేట డివిజన్ కార్యదర్శి భరత్ కుమార్, మండల నాయకులు చక్రపాణి,పుట్ట హనుమయ్య , రాజేందర్, రాజు,రామ్ రాజ్,కైలాసం,డి శ్రీనివాస్, కే లింగయ్య ,శ్రీనివాస్ ,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

### కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట మే 10 (సూర్య మేజర్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్, పాపయ్యపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మజ్జిగ రాంబాబు, లింగగిరి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్ లతో పాటు మరి కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తన ఆర్థికలావాదేవీల కొరకు మోడీ సంకన జేరిన కృష్ణ మాదిగ

## దేశంలో మోడీది నరహంతక పాలన

## కాంగ్రెస్ తోనే రాజ్యాంగం సురక్షితం

## ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య

స్టేషన్ ఘనపూర్, మే 10,మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నాయకత్వాన్ని నట్టేట ముంచి తన ఆర్థిక లావాదేవీల కొరకు మంద కృష్ణ మాదిగ మోడీ సంకన చేరాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య విమర్శించారు.శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాపయ్య మాట్లాడారు.ప్రధాన పార్టీల సహకారంతో ఎస్సీ వర్గీకరణ సాధ్యం అవుతుందని చెప్పిన కృష్ణ మాదిగకు వర్గీకరణ ఇష్టం లేకనే మోడీ భజన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు.10 సంవత్సరాల మోడీ పాలనలో దేశంలోని ఎస్సీలు,ఎస్టీ,మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.మణిపూర్ రాష్ట్రంలో దళితులపై,మైనరితేలపై దాడులు జరుగుతున్న మహిళను వివస్త్రను చేసిన మోడీ,మందకృష్ణ మాదిగ ఒక్కసారికూడా అక్కడకు వెళ్లలేదని మండిపడ్డారు.దళితులను చంపడానికి బీజేపీ కృష్ణ మాదిగ చేతులు కలిపారని ఆరోపించారు. ఏఒక్క దళితుడు కూడా బీజేపీకి ఓటు వెయ్యడని అన్నారు.సుప్రీం కోర్టులో మగ్గుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించిన ప్రధాని మోడీ వర్గీకరణ ఎందుకు చెయ్య లేదని ప్రశ్నిచారు. మోడీది నరహంతక పాలన అని కాంగ్రెస్ తోనే రాజ్యాంగం సురక్షితంగా ఉంటుందన్నారు.ఆర్ ఎస్ఎస్,బీజేపీ నాయకులు మూర్ఖులని వీరు కులమతాల మధ్య చిచ్చు పెట్టేవాళ్ళని ఘాటుగా విమర్శించారు.తమ తాతలు



ముత్తాతలు,తాము శ్రీరామున్నీ పూజించేవారని బీజేపీ లుచ్చా నాయకులు శ్రీరాముని గురించి చెబితే నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. మదిగలంతా మందకృష్ణను ఎప్పుడో ప్రక్కన పెట్టడం జరిగిందన్నారు.బ్రహమా కులస్తున్ని చేసుకున్న సుగుణ కుమారి ఎస్సీ అయినప్పుడు ముస్లింను చేసుకున్న కావ్య ఎస్సీ ఎందుకు కాదని ప్రశ్నించారు. మచ్చలేని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని ఆయన బిడ్డనే కావ్య అని కావ్యను తప్పనిసరి అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని కృష్ణ మాదిగ తన విధానాలు మార్చుకోకపోతే మాదిగలంతా తరిమి కొడతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల స్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి కేదాసి మోహన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి ప్రభాకర్, ఇంఛార్జీలు పారునంది రమేష్,కలకోట సురేందర్,అందే రాజు,ఎల్లే రవీందర్, మల్లేశం,కవిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి మోసపూరిత పార్టీలు

### ఢిల్లీలో తెలంగాణ హక్కులు
### కాపాడాలంటే బీఆర్ఎస్ గెలవాలి
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వర్ధన్నపేట.మే10(మేజర్ న్యూస్ సూర్య); పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు వరంగల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతులను పార్లమెంట్ కు పంపిద్దామని, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

కాంగ్రెస్ మహిళలకు 2500 ఇచ్చిందని రాహుల్ గాంధీ అంటున్నాడు. 2500 తీసుకున్న వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి , రానివారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయండి,100 కాదు 200 రోజులైనా హామీలు అమలు కాలేదు. కాంగ్రెస్ వాళ్లు దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారు.



కెసిఆర్ ఉన్నప్పుడు రైతులకు 24 గంటల కరెంట్ అందించారు. కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలు మొదలయ్యాయి,సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మోసం చేశాడని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## బిఆర్ఎస్‌దే విజయం

### నాయకులు పోతే కార్యకర్తలం ఉన్నాం



డోర్నకల్ మే10: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని మాలోత్ కవితమ్మ గారికి మద్దతుగా,దుబ్బ తండా, చింతల్ తండా,ఉమ్మడి గ్రామ పంచాయతీలలో ప్రచారం నిర్వహిస్ంచిన డోర్నకల్ మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు చేరెడ్డి బిక్షం రెడ్డి , డోర్నకల్ మండల బి అర్ ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కల్లెపు సతీష్ కుమార్ గౌడ్ గారు, ఎంపీపీ బాలు గారు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.మన నియోజకవర్గ ఆడబిడ్డ కవితను ఆశీర్వదించి కారు గుర్తు పై ఓటు వేసి పార్లమెంట్ కు పంపించాలని మన జిల్లా కు నాన్ లోకల్ అభ్యర్థులైన కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించాలని ప్రచారం నిర్వహించారు.

**అభివృద్ధి చేసిన కవిత కే మా ఓటు**

స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నేటివరకు గ్రామస్థాయి కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉన్నా ఏకైక నాయకురాలు కవితమ్మ అని బిఆర్ఎస్ డోర్నకల్ టౌన్ అధ్యక్షులు విద్యాసాగర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవితకు మద్దతుగా టౌన్ లో ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్తను సొంత ఇంటి మనిషిలా ఆదరించి, అక్కున చేర్చుకున్న నాయకురాలు కవితమ్మ అని,చాల గ్రామాల్లో వందల సంఖ్యలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గౌస్,పాష,హుస్సేన్, రాజు మరియు ముఖ్య నాయకులు పాల్గొనటం జరిగింది

## 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి
### అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

ములుగు, సూర్యప్రతినిధి మే 10 (మేజర్ న్యూస్): ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని, వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా



సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.